# 367.

"ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను" ఎఫెసీ 1:6

పల్లవి: కీర్తి ఘనత - మహిమ ప్రభుకే

హల్లెలూయ - కలుగును గాక (2)

అ॥ప॥జగత్తు పునాది వేయకమునుపే - కీర్తికలుగును

కృపామహిమకు ప్రేమచేత క్రీస్తేసులో - ఏర్పరచుకొనె మనల

1. తనవారై యుండి - తన రూపము పొందుటకై (2)

తన స్వాస్థ్యముగా - నుండుట కొరకై - ఏర్పరచుకొనె మనల ॥కీర్తి॥

2. క్రీస్తుయేసునందు - పరిశుద్ధ పరచబడి

పరిశుద్ధముగా - నుండుటకై - ఏర్పరచుకొనె మనల ॥కీర్తి॥

3. చీకటి నుండి - వెలుగులోనికి తెచ్చెను

తన గుణాతిశయములను ప్రచురింప - ఏర్పచుకొనె మనల ॥కీర్తి॥

4. నిత్యము నమ్మ - దగిన వాడు పిలిచెను

నమ్మకముగా - నుండుటకొరకై - ఏర్పరచుకొనె మనల ॥కీర్తి॥

5. క్రీస్తునందు మనము - తన వాక్యము మనయందున

నిలిచియుండి బహుగా - ఫలియించుట కొరకై

ఏర్పరచుకొనె మనల ॥కీర్తి॥